## కథ

# భయాల నీడల్లో

-అయ్యగారి శ్రీనివాసరావు



"ఏంటి చేస్తున్నావురా శ్రీధర్" అన్న మాట వినిపించి వీధివైపు చూశాడు శ్రీధర్. ఎదురుగా తన ఆప్తమిత్రుడైన కపర్ది లోపలికొస్తూ కనిపించాడు. అతడ్ని చూడగానే మనసులో ఆనందం కల్గినా దాన్ని బయటపెట్టలేని మానసిక స్థితిలో ఉన్నాడతడు. పలకరించక తప్పదు కాబట్టి పొడిగా పలకరించాడు.

"రారా! కపర్దీ బాగున్నావా?" అని మాత్రం అడిగాడు. ఆ పలకరింపులో ఏదో వెలితి కనిపెట్టాడు అయినా పట్టించుకోలేదు. తన వంతుగా మాట్లాడుతున్నా శ్రీధర్ నుంచి ఆశించిన స్థాయిలో సమాధానాలు రావటం లేదు. ఇక ఉండబట్ట లేక అడిగాడు కపర్ది.

"ఏంరా? ఎందుకలా ఉన్నావ్?" అని.

ఆ మాట విన్న శ్రీధర్ "ఏంటోరా! అంతా అయోమయంగా ఉంది. అసలీ లోకంలో మనలాంటి వాళ్లం రానాను బ్రతకగలమా అనిపిస్తోంది. ఎటు చూసినా అరాచకమే.

బొంబాయిలో అల్లర్లు, గుజరాత్‌లో హింస, ఎక్కడ పడితే అక్కడ దోపిడీలు, రాక్షసకృత్యాలు, ఎటుచూసినా, ఏ ప్రాంతంలో చూసినా ఏదో ఒక అలజడి. అమాయకుల బలి. ఇలాటి పరిస్థితుల్లో మా కుర్రాడెలా ఉన్నాడోనని బెంగగా ఉంది. నాలుగు రోజుల క్రితం చేసిన ఫోన్. ఇంత వరకూ మరి లేదు" అన్నాడు.ఆ మాట విన్న కపర్ది "మీవాడున్నది విజయవాడలో అని అప్పుడెప్పుడో ఉత్తరం రాసిన గుర్తు నాకు. మరి వాడు బొంబాయి ఎప్పుడెళ్లిపోయాడు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"వాడు బొంబాయిలో ఉన్నాడని ఎవరన్నారిపుడు? వాడిప్పుడూ విజయవాడలోనే ఉన్నాడు" అన్నాడు శ్రీధర్.

"మరాలటపుడు బొంబాయిలోనే, గుజరాత్‌లోనే ఏదో జరిగితే ప్రశాంతంగా ఉన్న విజయవాడలో ఉన్న మీ కుర్రాడి గురించెందుకురా ఆందోళన"

ఆ మాటకి శ్రీధర్ నుంచైతే ఏ సమాధానం రాలేదు కానీ అప్పుడే లోపల్నుంచి వస్తున్న శ్రీధర్ భార్య నోటి నుండి మాత్రం "మరడక్కండన్నయ్యగారూ! ఇదీ ఇతని వాలకం ఈమధ్య" అంది. ఆ ఒక్క మాటతోనూ, ఇంతవరకూ శ్రీధర్ ప్రవర్తించిన తీరువల్లా శ్రీధర్ మానసిక పరిస్థితిని అంచనా వేయగలిగాడు కపర్ది. అందుకే అతడితో మాట్లాడే సమయం ఇది కాదనిపించి అతడి దగ్గర్నుంచి బయలుదేరి బయటికొచ్చేశాడు.

కపర్ది వెళ్లిపోయాక శ్రీధర్ చాలా బాధ పడ్డాడు. చాలా రోజులకు వచ్చిన ప్రాణస్నేహితుడ్ని కూడా మనస్ఫూర్తిగా పలకరించలేని తన మానసిక స్థితిని తలచుకుని తనని తానే నిందించుకున్నాడు. అంతలోనే ఆత్మవిమర్శ చేసుకోవడం మొదలుపెట్టాడు.

'నేనెందుకిలా తయారయ్యాను? నాకుగానీ పిచ్చెక్క లేదు కదా?' అనిపించింది. అంతలోనే అనలీ ఆలోచనల్తో బీపీ పెరిగి, దానివల్ల హార్ట్ ఎటాక్‌గాని వస్తే అనే ఆలోచన వచ్చేసరికి భయంతో వణికిపోయాడు.

అంతలోనే మరో ఆలోచన 'ఈ భయాలు తొలగించుకోడానికి డాక్టర్‌ని సంప్రదిస్తే' అని, దానికతడే ఇచ్చుకున్న సమాధానం 'శారీరక అనారోగ్యానికైతే డాక్టర్‌గాని, ఇది మానసికమైంది కదా దీనికి వాళ్లేం చేస్తారు?' అని.

అంతలోనే పోనీ పత్రికల్లో 'మానసిక సమస్యలు-సమాధానాలు' శీర్షికకు ఉత్తరం రాస్తే ఇంకో ఆలోచన.

'జవాబిస్తారో లేదో? ఇచ్చినా ఎన్నాళ్లు పడుతుందో? అదీ కాక ఆ జవాబు ఏ సంచికలో వేస్తారో? అది దొరుకుతుందో లేదో...కాబట్టి ఇది లాభం లేదు' అంటూ ఆ ఆలోచన విరమించుకున్నాడు. సైకియాట్రిస్ట్‌ని సంప్రదిస్తే బాగుణ్ణేమోననే ఆలోచన. అంతలోనే వాళ్లుండేది హైదరాబాద్, వైజాగ్ లాంటి ఊళ్లలో కాబట్టి అక్కడికి ప్రత్యేకించి వెళ్లలేని స్థితి కాబట్టి ఆ ప్రపోజల్ కూడా కేన్సిల్.

ఇన్ని రకాలుగా నలిగిపోతున్న శ్రీధర్ మధ్యతరగతి ఉద్యోగి. చిన్నవైనా తీరనివీ, తీర్చుకోలేని ఎక్కువస్థాయిలో మాత్రం లేనివీ అతడి ఆశలు, ఆశయాలు. తనూ కుటుంబం హాయిగా జీవించేస్తే చాలనుకునే నగటు మధ్య తరగతి మనిషి. ఏ సంఘటన గురించైనా అతిగా స్పందించడం, దాని గురించి ఎక్కువగా ఆలోచించడం అతడి నైజం.

అతడి ఆలోచనాసరళి ఎలా ఉంటుందో తెలుసుకుంటే, మన బుర్ర పాడైపోతుంది ముందు. ఉదాహరణకి ఒక్కటి.

## రుతిక ఉవాచ

'సారీ నాకు పెళ్లయింది', 'ఎక్స్‌ట్రా' చిత్రాల తార రుతిక తాను పోషిస్తున్న పాత్రల గురించి సమర్థించుకుంటోంది. ఈ చిత్రాల్లో ఆమె పాత్రలు ఎన్నో విమర్శలకు గురయ్యాయి. అయితే ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్‌ని బట్టి ఇలాంటి పాత్రలు కామన్ అంటోంది రుతిక. 'సినిమా ఇండస్ట్రీలో పాత్రల స్వభావం మారిపోతోంది. అలాంటప్పుడు వాటికి తగ్గట్టుగా మనం పాత్రల్ని ఎంపికచేసుకోవాలి. మడికట్టుకు కూర్చుంటే ఇంటికెళ్ళిపోవాల్సిందే' అంటోంది ఈ సెక్సీ తార రుతిక.



ఒకసారి అతడు బస్సులో ప్రయాణం చేస్తూంటే డ్రైవర్ ఎదురు సింగిల్ సీటు దొరికిందతడికి. ప్రశాంతంగా సాగుతోంది ప్రయాణం. ఇంతలో డ్రైవర్ జేబులోంచి సిగరెట్ పెట్టె అగ్గిపెట్టె తీసి సిగరెట్ అంటించుకోడానికి స్టీరింగ్ వదిలాడు ఒక్క క్షణం. అంతే డ్రైవర్ ఆ వెంటనే స్టీరింగ్ పట్టుకున్నా శ్రీధర్‌కి పట్టుకున్న భయం మాత్రం వదల్లేదు. అతడి ఆలోచనలు ఇలా సాగాయి.

అలా స్టీరింగ్ వదిలినప్పుడు బస్ బేలన్స్ తప్పి రోడ్డుపక్కకి పోతే... అన్న దగ్గర మొదలైన భయం...అది ఏ చెట్టునైనా గుద్దుకుంటే? అందరూ చచ్చిపోతారో? కొందరే చచ్చిపోతారో? డ్రైవర్ ముందు చచ్చిపోతాడా? తప్పించుకుంటాడా? ఆ ఏక్సిడెంట్‌తో తను చచ్చిపోతాడా? గాయాలతో బయటపడతాడా? గాయాలైతే ఏ స్థాయిలో ఉంటాయి. ఒక వేళ తను చచ్చిపోతే తన ఇంటివాళ్లకీ వార్త ఎలా తెలుస్తుంది? తెలిస్తే వాళ్లెలా భరిస్తారు...ఇలా అంతంలేని ఆలోచనలు. బస్సు గమ్యం చేరుతుంది. కానీ ఆలోచనలు మాత్రం ఆగవు. ఏ పనిచేస్తున్నా కొన్నాళ్ల వరకూ అదే ఆలోచనలు. దాంతో భయం. ఇలాటివే కాకుండా అతడికి కొన్ని విచిత్రమైన ఆలోచనలు అప్పటికప్పుడు పుట్టుకొస్తాయి. అవక్కడితో ఆగక అలా అలా పెరుగుతూ పోతూంటాయి.

అవి ఎలాటివంటే...రాత్రి పడుకున్నప్పుడు పొరబాటున ఇంటి కప్పు వైపు దృష్టి పడిందా అక్కడో ఆలోచన. అతడున్నది పెంకుటిల్లు కావడాన పెంకుబరువు కదా? అలాటిది అన్ని పెంకులు ఇంటికి నేశారు కదా ఆ బరువుకి ఇంటికప్పు కాస్తుందా? పాత ఇల్లు కావడంతో ఆ కలప ఈ బరువుని తట్టుకోలేక ఏ అర్ధరాత్రో పై కప్పు కూలిపోదు కదా? అలాగైతే నిద్దట్లో ఉన్న వాళ్లం ఎలా తప్పించుకుంటాం...ఇలా గొలుసుకట్టు ఆలోచనలు.

తిరుగుతున్న ఫేన్‌వైపు చూస్తున్నా అది తిరుగుతూ, తిరుగుతూ రెక్కలు ఊడి పడిపోతే ఆ దిమ్మ రాడ్ నుంచి ఊడిపోతే...తల మీద పడుతుందా? వెల్లకిలా పడుకున్నాను కాబట్టి గుండెల మీద పడుతుందా లేదా ఆ వేగానికి పక్కన పడుకున్న పిల్లల మీద పడుతుందా? అమ్మో... పిల్లలమీద పడితే, వాళ్లకేమైనా అయితే తను తట్టుకోగలడా? ఇలా సాగుతాయతడి ఆలోచనలు. అలాగని ఆ ఆలోచనలెన్నాళ్లో ఉండవు. ఒక పూట, ఒక రోజు అంతే.

ఇలాటి ఆలోచనలున్నాయి కదాని అతడేం పిచ్చి వాడు కాదు. దైనందిన జీవితంలో బాగా బ్రతకనేర్చిన వాడు. పదిమందిలో పలుకుబడి కలవాడు. సెన్సాఫ్ హ్యూమర్ కల్గి ఉండి జోక్‌లు వేసి నవ్విస్తాడు. అందర్నీ ఆకట్టుకుంటాడు. మంచి సాహిత్య జ్ఞానమున్నవాడు. కానీ పిచ్చి ఆలోచనలు వచ్చాయా? అవి గొలుసుకట్టు భయాలుగా మారడం, కొనసాగడం. ఆ భయాలు కొన్నాళ్ల వరకుండడం. తారాస్థాయికెళ్లాక తనలో తానే ఇలా అనుకుంటాడు.

'అయినా తన పిచ్చి గాని...అదెందుకలా జరుగుతుంది? అలా జరిగే అవకాశం ఉంటే ఇన్నాళ్లూ ఎంతమందికో జరిగి ఉండాలి కదా? అయినా ఎవరికీ జరగలేదు కదా మరి నాకే ఎందుకు జరుగుతుందని భయపడుతున్నాను?' అని ఆలోచించి స్థిమితపడతాడు.

శ్రీధర్‌లో ఉన్న బలహీనతల్లో మరొకటి ప్రథమ కోపం. కోపం వస్తే ఏమి మాట్లాడతాడో, ఎలా ప్రవర్తిస్తాడో అతడికే తెలియదు. తగ్గాక తన ప్రవర్తనకి తానే సిగ్గుపడతాడు.

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ**

అలాటి శ్రీధర్‌కి ఈమధ్య మరో కొత్త భయం పట్టుకొంది. తను కోపంలో ఉన్నపుడు తన వాళ్లనేమైనా చేసేస్తాడేమోనని, ఆధారరహితమైన ఆలోచన. అది భయంగా మారింది. అది చిలవలు పలవలుగా మారి క్షణం కూడా రిలీఫ్ లేకుండా ఆ భయం పట్టుకుంది. అది మంచిది కాదని తెలుసు. కానీ ఇదివరకులా సెల్ఫ్ కంట్రోల్‌కి రాలేకపోతున్నాడు.

అతడిపుడెలాటి స్థితిలో ఉన్నాడంటే అట్లకాడ, చాకు, కత్తిపీటలాటివి ఇంట్లో వాడే వస్తువులు మామూలుగా ఎదురుగా కనిపిస్తే వాటిని తనకు కనబడకుండా దాచేస్తున్నాడు. తను గెడ్డం గీసుకోడానికి బ్లేడ్ రేజర్‌లో పెడుతున్నప్పుడు తన వాళ్లు మాట్లాడటానికి వస్తే ఆ బ్లేడు దాచేసి మాట్లాడుతున్నాడు. వేడివేడి కాఫీ తాగడం ఇష్టమైన అలవాటైన అతడు తన వాళ్లతో మాట్లాడవలసొస్తే కాఫీ బాగా చల్లారబెట్టుకుని తాగుతూ మాట్లాడుతున్నాడు. లేదా ఆ కాఫీ గ్లాసు దూరంగా దాచేసి వచ్చి మాట్లాడుతున్నాడు. "ఎందుకండీ అలా చేస్తున్నారు?" అని ఇంట్లో వాళ్లెవరైనా అడిగితే ఒకదానికొకటి పొంతన లేని జవాబులిస్తున్నాడు.

కానీ దానిక్కారణం అతడొక్కడికే తెలుసు. ఆ కాఫీ తాగుతున్నపుడు ఏదైనా కోపానికి గురి అయితే ఆ కోపంలో ఆ కాఫీ మీద పోసేస్తానేమోనని, లేదా ఆ వస్తువులతో ఏదైనా చెయ్యరానిది చేస్తానేమోనని భయం అని చెప్పడానికి ధైర్యం లేదు. చెప్పలేడు. చెబితే నవ్వుతారని భయం.

ఇలాటి మానసిక భయాందోళనతో నలిగిపోతున్నాడీ మధ్య శ్రీధర్. ఎవరికీ చెప్పుకోలేడు. తనలో దాచుకోలేడు. తనకొచ్చిన ఈ మానసికమైన జబ్బుని ఏమనాలో తెలీదు.

## సీరియస్‌నెస్

**తారలు ఒకోసారి చాలా గంభీరంగా మాట్లాడుతుంటారు. రాణీముఖర్జీ ఇప్పుడలాగే మాట్లాడుతోంది. 'వర్క్‌కి సంబంధించి నేను చాలా సీరియస్‌గా ఉంటాను' అంటోంది రాణీ. ఇప్పుడామె షారూక్‌ఖాన్‌తో కలిసి నటిస్తోంది. 'ఈ చిత్రంలో నేను డిఫరెంట్‌గా నటిస్తున్నాను. నా నటన అభిమానుల్ని ఎంతో సంతృప్తి పరుస్తుంది.**

★ ★ ★

నాలుగు రోజులు పోయాక కపర్ది శ్రీధర్ కలిశారు. ఇద్దరూ వాళ్ల పాత బాతాఖానీ ప్రదేశమైన రైల్వేస్టేషన్‌కి వెళ్లారు. ప్లాట్‌ఫారం చివర బెంచీ మీద కూర్చున్నాక ఆ మాట ఈ మాట అయ్యాక అసలు విషయాన్ని ఎత్తాడు కపర్ది.

ఆ మాట విన్న శ్రీధర్ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు. 'తన మనసులో ఆలోచనలున్నాయని బాగా కనిపెట్టాడే' అనిపించిందతడికి. అంతలోనే 'ఔను ఇతడి దగ్గర తన సమస్యని పెడితే పరిష్కారం దొరకొచ్చు' అనిపించింది.

ఎందుకంటే కపర్ది మానసిక శాస్త్రం బాగా తెలిసినవాడు. సైకియాట్రిస్ట్‌గాని, హిప్నటిస్ట్‌గాని కాకపోవచ్చు. కానీ మానసికశాస్త్రం బాగా అధ్యయనం చేశాడు. పేద కుటుంబంలో పుట్టడాన ఇంటర్మీడియట్ తర్వాత చదవడానికి స్తోమతు లేక బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ దూరపు బంధువులింటికి వెళ్లాడు. అక్కడ ఒక ప్రముఖ సైకియాట్రిస్ట్ దగ్గర పనికి కుదిరాడు. అతడిచ్చే జీతం జీవితానికి సరిపోయేది. కాని అతడు దానికంత ప్రాధాన్యతనియ్యలేదు. గురువు దగ్గరకొచ్చే వ్యక్తుల్ని నిత్యం చూడడంతో వారి సైకాలజీని అధ్యయనం చేసేవాడు. దానికి ఆ గురువుగారి (సైకియాట్రిస్ట్) సహాయ సహకారాలు పూర్తిగా తోడయ్యాయి. మనస్తత్వశాస్త్రం మీద ఆసక్తి పెరిగింది. ఆ స్ఫూర్తితోను, ఆర్థిక పరిస్థితి బాగుండడంతోను చదువు కొనసాగించాడు కపర్ది. సైకాలజీ సబ్జెక్ట్ మీదే స్పెషలైజేషన్ చేశాడు. పట్టు సాధించాడు. పోస్టు గ్రాడ్యుయేషన్ అయ్యాక ఆ రంగంలో ఏవేవో డిప్లమోలు సాధించాడు. నిత్యం ఏదో ఒక పుస్తకాన్ని చదువుతూనే ఉండేవాడు. చదువులో అబ్రహం లింకన్ అతడికి ఆదర్శం. ఎందుకంటే లింకన్ కూడా కనిపించిన చిత్తు కాగితాన్ని కూడా చదివాడట. అందులో ఏదైనా విలువైన విషయం దొరక్కపోతుందా అని. అలాగే కపర్ది సాహిత్యంలో కూడా మంచి పట్టు సాధించాడు. ఆ స్థితిలోనే శ్రీధర్, కపర్దిల స్నేహం కుదిరింది. ఆమధ్య ఉద్యోగరీత్యా దూరమయ్యారిద్దరూ. మళ్లీ ఇన్నాళ్లకు కలిశారు.



అలాటి కపర్ది తన సమస్యకి పరిష్కారం చూపిస్తాడనిపించింది. శ్రీధర్ అలా ఆలోచనల్లో ఉండగానే కపర్ది మాటలు వినిపించాయి.

"నీ మనసులో ఆలోచనలు నాకు చెబితే నవ్వుతాననుకుంటున్నావు కదూ" అన్నాడు కపర్ది నవ్వుతూ.

ఆ మాటకి ఒక్కసారికి ఉలిక్కిపడ్డాడు శ్రీధర్. "అంత కచ్చితంగా ఎలా చెప్పావ్?" ఆశ్చర్యంగా అడిగాడు. "నీ వయసుని బట్టి" అన్నాడు అనేకార్థాలు స్ఫురించే విధంగా.

"అంటే?" అర్థంకాక అడిగాడు శ్రీధర్.

"నా ప్రశ్న తర్వాత నీ ప్రశ్న. కాబట్టి ముందు నా ప్రశ్నకి సమాధానం చెప్పు" అన్నాడు.

"నిజమే..." కొంచెం నెమ్మదిగాఅన్నాడు. ఆ అనడంలో కొంచెం సిగ్గుపాలు ఉంది.

"ఏంటి నీ సమస్య?" అడిగాడుకపర్ది.

నెమ్మదిగా చెప్పడం మొదలెట్టాడు శ్రీధర్. రెండు మూడు వాక్యాలు చెప్పేసరికి కప పెదవులపై చిరునవ్వు విరిసింది. అది రాన్రాను చ్చుకునే పూవులా మారుతోంది. అది చూసిన శ్రీధర్ చ్పడం ఆపి "అదిగో నవ్వుతున్నావ్. అందుకే నేను చ్పడానికి సందేహించాను" అన్నాడు ఉడుకుమోత్తనం. అది విన్న కపర్ది-

"సారీ శ్రీధర్. ఆ నవ్వు నీ ఆలోచన విని కాదు. నేనూహించింది నిజమైనందుకు" అన్నాడు

"ఏమిటి నువ్వూహించినది?" అడిగాడు శ్రీధర్.

"ఒరేయ్ శ్రీధర్ మరి నువ్వేమి చెప్పకు. మిగతాది నేను చెబుతాను" అంటూ శ్రీధర్ ఆలోచనాసరళిని కొంచెం అటుఇటుగా కరెక్ట్‌గా చెప్పాడు. అది వింటున్నంతసేపూ ఆశ్చర్యంతో కళ్లు పెద్దవి చేస్తూ విన్న శ్రీధర్...

"కపర్దీ! నీకివన్నీ ఎలా తెలుసు?" అడిగాడు.

ఆ మాటకి కపర్ది నవ్వుతూ 'ఇది సమాజంలో చాలా

మందిలో ఉండే సమస్యే. కాకపోతే ఎవరికి వారే తమ ఒక్కరికే ఉందని బాధపడతారు. బయటకి చెపితే నవ్వు తారేమోనని సిగ్గుపడి చెప్పరు. సర్లేకానీ నేను కొన్ని ప్రశ్నలు వేస్తాను దాచుకోకుండా జవాబులు చెబ్తావా?" ముందరి కాళ్లకుబంధం వేస్తున్నట్లన్నాడు కపర్ది.

సరేనన్నట్లు తలూపాడు శ్రీధర్.

"నువ్వేమైనా ఆర్థిక సమస్యల్లో ఇరుక్కున్నావా? అంటే తీర్చడానికి అవకాశం లేనంత ఎక్కువ మొత్తం అప్పు చెయ్యడం లాటివి" అన్నాడు.

"అబ్బే నాకలాటేం లేవు. నా సంగతి నీకు తెలీదా?" అడిగాడు తిరిగి.

"మీ పిల్లల్లో ఎవరైనా చెడుదారిలో తిరుగుతున్నట్టు గాని కనిపెట్టావా?" అడిగాడు.

ఆ మాటకి మనసు చివుక్కుమంది శ్రీధర్‌కి. ఎందుకంటే ఈ కాలులాటి పిల్లలు కాదు తన పిల్లలు. చాలా బుద్ధిమంతులు. తమ చదువేదో, తమ పనేదో అదేగానీ ఇతర విషయాలు అస్సలు పట్టించుకోరు. తనన్నా తన భార్యన్నా ఎంతో గౌరవం. కాకపోతే ఎంత కష్టపడి చదివినా అందరిలా మంచి మార్కులు రావట్లేదు. అలాగని అత్తెసరు మార్కులేం కాదు. 60, 70 శాతం వస్తున్నాయి. అలాటి వాళ్లని గురించి అలా అడిగాడంటే బాధనిపించింది. ఇవే విషయాలు అతడికి చెప్పాడు.

ఆ మాట విన్న కపర్ది "60, 70 శాతమంటే తక్కువేమీ కాదు. చాలామంది కంటే నయమే. కాకపోతే ఈ కాంపిటీషన్ కాలంలో, ప్రకటనల ప్రభావంతో ఏ కొద్దిమంది దృష్టిలో పెట్టుకుని నువ్వలా అనుకుంటున్నావ్. అంతవరకెందుకు నువ్వు చిన్నతనం నుంచీ చదువులో పూర్ కదా? కానీ నీకు తెలివితేటలు లేవా? ఉన్నాయి. కానీ నీలో ఏదో తెలియని బద్ధకం 'చాల్లేద్దూ... ఆమాత్రం 60 మార్కులు రావా?' అని ఆపై కృషి చేయడానికి బద్ధకించేవాడివి. ఆ బద్ధకానికి నువ్విచ్చిన అందమైన కోటింగ్ 'డిస్టింక్షన్, స్టేట్ ఫస్ట్ కాలేజీ ఫస్టు డబ్బున్నవాళ్ల పిల్లలకే గానీ నాకు రాదులే' అనే నిరాశే అంతేకదా?" అడిగాడు.

ఆశ్చర్యపోయినా మరేమడగకుండా ఔనని సమాధానం చెప్పాడు.

కపర్దే మళ్లీ అన్నాడు "చూడు శ్రీధర్ మీ కుటుంబం పెద్దది. అందుకే మీ చిన్నతనంలో మీ ఆశలు నెరవేరేవి కాదు. అందుకే అలాటి ఆశలు కూడా పడే వారు కాదు మన చిన్నతనంలో. చదువెలా సాగిందో, ఉద్యోగంఎలా వచ్చిందో ఒక స్థిరత్వం వచ్చింది జీవితానికి కాలం మారిన పరిస్థితుల్లో అందరి ఆర్థిక స్థాయి మెరుగుపడిందనే చెప్పవచ్చు. దాంతో నీ చిన్నతనంలో నీకు తీరని కోర్కెలు నీ పిల్లల ద్వారా తీర్చుకోవాలని నీ ఆశ. అంతేనా?" అడిగాడు.

ఏ జవాబు చెప్పకుండా నవ్వేసి ఊరుకున్నాడు శ్రీధర్.

కపర్దే కొనసాగించాడు- "ఇప్పుడు కూడా నీకు పెద్ద పెద్ద ఆశలేం లేవు నా ఊహ ప్రకారం. కాకపోతే నీ కొడుక్కి జీవితానికి లోటు లేని ఉద్యోగం రావాలని పిల్ల కూడా అదే స్థాయిలో ఉండాలని ఆశ. కానీ అన్నింటా పోటీ పెరిగిపోయిన ఈ రోజుల్లో అదైనా జరుగుతుందా? అనే భయం. ఆ భయం వల్ల వచ్చేవి మిగిలిన అదనపు భయాలు అంతేనా?" అడిగాడు.

కన్నార్పకుండా చూస్తున్న శ్రీధర్ ఏమి మాట్లాడాలో అర్థంకాక అలా చూస్తుండిపోయాడు. అది చూసి కపర్ది అడిగితే "అన్నీ కరెక్ట్‌గా చెబుతున్నావ్ కానీ సమస్యలే చెబుతున్నావుగానీ పరిష్కారం చెప్పట్లేదు. ఎప్పటికైనా అవి చెబుతావేమోనని ఎదురు చూస్తున్నాను" అన్నాడు.

ఆ మాటకి కపర్ది "వస్తున్నా అక్కడికే వస్తున్నా. నీకిప్పటికీ అందరూ పాసై నీ ఒక్కడి పరీక్ష పోయినట్టు, లేదా నీ కొలీగ్స్‌కి అందరికీ ఉద్యోగం వచ్చి నీకు ఉద్యోగం రాలేదని, 'వయసు మించి పోయింది ఇంక నా బ్రతుకెలాగ' లాటి కలలు వస్తుంటాయి కదూ?" అడిగాడు.

శ్రీధర్ ఆ మాటకి ఆశ్చర్యపోయినా బయటపడకుండా "ఇంచుమించుగా ఇలాటివే వస్తుంటాయి" అని జవాబిచ్చి "కపర్దీ ఇవన్నీ నువ్వింత కచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నావు? ఇంతకీ నాకొచ్చిన జబ్బుకీ ఈ ప్రశ్నలకీ ఏంటి సంబంధం?" అన్నాడు.

"ఉంది. ముందు నీకు వచ్చినది జబ్బు అనే మాట మరచిపో. మనలో చేతన, అంతశ్చేతన అని రెండు రకాలు. మనం నిత్య జీవితంలో ఎంతో చైతన్యవంతులుగా ఉంటాం. జీవితాన్ని గడుపుతాం. కష్టాల్ని దాటుతాం. బాధల్ని, అపజయాల్ని అధిగమిస్తాం. అప్పుడు మనకేమనిపించదు. కానీ సుఖాలు అనుభవిస్తున్న రోజులు వచ్చేసరికి పాత రోజులు గుర్తుకు వస్తే 'అబ్బ...నేనే. ఇంత కష్టం దాటానా?' అనే ఆలోచన వస్తుంది. అదే అంతశ్చేతన. జీవితంలో జరిగిపోయిన బాధలు, కష్టాలు జ్ఞాపకాల రూపంలో మనసు పొరల్లోకి వెళ్లిపోతాయి. అవి పూర్తిగా మరచిపోతే ఫర్వాలేదు. కానీ అప్పుడప్పుడవి ప్రకోపిస్తూ ఉంటాయి. దానికి తోడు ప్రతి విషయానికి పోటీ ఏర్పడిన నేటి పరిస్థితుల వల్ల పాత జ్ఞాపకాలు, అనుభవాలు ఈ పరిస్థితులకి జోడిస్తే జీవితంలో రకరకాల భయాలు, పిరికితనాలు పట్టుకుంటాయి. నిజానికి అవన్నీ ఉత్తభయాలే. తప్పనిసరిగా ఆ పని చేయవలసి వచ్చేసరికి మళ్లీ పోరాటం సాగిస్తూనే ఉంటాం" అన్నాడు.




ఆ మాటకి కొంత వినుగనిపించిన శ్రీధర్ "ఒడ్డు మీద కూర్చుని ఎన్ని కబుర్లయినా చెప్పొచ్చు. నీటిలో దిగిన వాడికే తెలుస్తుంది జీవితపు లోతు" అన్నాడు నిష్ఠూరంగా.

ఆ మాట విన్న కపర్ది చిరునవ్వు నవ్వుతూ "ఒరేయ్! వరద ప్రవాహంలో పొరబాటున కొట్టుకుపోతున్నవాడేం చేస్తాడు? ఎలాగైనా బయటపడాలని ఏదో ఒక ప్రయత్నం చేస్తాడు. నీటిలో కొట్టుకుపోతున్నప్పుడు అతడి లక్ష్యం ఒక్కటే.. ఒడ్డుకి చేరాలని. అప్పుడు మరే ఆలోచన రాదు. ఎలాగైతేనేం అతడు ఒడ్డుకి చేరుతాడు. కానీ ఒడ్డుకి చేరాక అతడికి భయం పట్టుకుంటుంది 'తను బయటపడకుండా కొట్టుకుపోయి చచ్చిపోతే...' అని. నిజానికి అలా జరగదు. ఎందుకంటే ప్రాణభయం బ్రతకడానికే ప్రయత్నిస్తుంది. ఫలితం సాధిస్తుంది. అంతవరకెందుకు నీ కొడుకు గురించింతలా ఆలోచిస్తున్నావు కదా? మీ నాన్న ఎప్పుడైనా నీకు ఉద్యోగం వస్తుందా? రాదా? అని బెంగ పెట్టుకోవడం నీకు తెలుసా?" అడిగాడు.

ఆ మాటకి శ్రీధర్ "అసలు మా నాన్న నా గురించి పట్టించుకుంటే కదా!" అన్నాడు నిర్లక్ష్యంగా తన మధ్యతరగతి తండ్రిని గుర్తు చేసుకుంటూ.

"అదే తప్పు. మీ నాన్న నీ గురించి పట్టించుకోకపోతే నువ్వింతటి వాడివయ్యే వాడివి కాదు. మీ నాన్నకి జీవితం మీద నమ్మకం ఉంది. 'నారు పోసిన వాడు నీరు పోయకపోడు' అనే ధీమా ఉంది. కానీ నేడు చాలామందికి అదీ లేదు. జీవితం మీద భద్రతాభావం లేదు. నిజానికి అది మనం తెచ్చిపెట్టుకున్నదే. మనం చిన్నప్పుడేదో కోల్పోయాం. అది మన పిల్లలు కోల్పోకూడదు. మనం కష్టాలు పడ్డాం. వాళ్లకా కష్టాలు రాకుండా చూద్దాం అనే ఆలోచనలతో పిల్లలమీద, జీవితం మీద అవసరం లేని ఎక్కువ ఆశలు కల్పించుకుంటున్నాం. అదే మమకారం. ఆ మమకారం అధికమవ్వడంతో మన ఆశలు నెరవేరతాయా? అనే భయం. ఆ భయంవలన ఆలోచనలు అధికమవుతాయి. దానివలన కోపం వస్తుంది. జీవితం మీద అభద్రతాభావం ఏర్పడుతుంది. దీనినే 'ఏంగ్జయిటీ న్యూరోసిస్' అంటారు. మనవాళ్లు ఇప్పుడీ పేరుతో పిలుస్తున్నారు గానీ, భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు ఈ లక్షణాలని ఆనాడే చెప్పారు.

'ధ్యాయతే విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే

సంగత్సం జాయతే కామః కామాత్క్రోధో భిజాయతే

క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతి విభ్రమః

స్మృతిభ్రంశాద్బుద్ధినాశో, బుద్ధినాశాత్ ప్రణశ్యతి' అని.

అంటే ఒక విషయం గురించి మొదట ఆలోచన కలుగుతుంది. దానిమీద ఆసక్తి పెరుగుతుంది. అది కోరికగా మారుతుంది

ఆ కోరిక తీరడానికి విఘ్నాలు ఏర్పడితే కోపం, కోపం వల్ల మూర్ఖత్వం, దాని వల్ల జ్ఞాపకశక్తి నశిస్తుంది. జ్ఞానం తగ్గుతుంది. అలాటి వాడు క్రమంగా నశిస్తాడు అని.

చూశావా! ఎంత కచ్చితంగా చెప్పాడో. అన్నింటికీ కోరికే ప్రధానం. బుద్ధభగవానుడు కూడా అదే విషయాన్ని చెప్పాడు ఒక్క మాటలో. 'కోరికలే దుఃఖానికి మూలం' అని. ఈమధ్య చాలామంది మనస్తత్వం ఇదే అయిపోయింది. తాము చిన్నపుడేమీ అనుభవించలేకపోయాం కాబట్టి పిల్లలకి అలాటి లోటు రాకుండా చెయ్యాలనే తపనతో వారికి అవసరాలకి మించి సౌకర్యాలు కల్పిస్తున్నారు. తాము కూడా అవసరమున్నా లేకున్నా తమ స్థోమతు గురించి ఆలోచించకుండా ఆధునిక సౌకర్యాలు సమకూర్చుకుంటున్నారు. అవకాశం లేకపోయినా ఎన్నో మార్గాలున్నాయి కాబట్టి వాటి ద్వారా సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదాహరణకి అప్పులు చేసో, స్కీముల్లో చేరో, మరో రకంగానో ఇలా అవసరం లేని కోరికలు కూడా తీర్చుకుంటున్నారు. ఆ తర్వాత కష్టాలు మొదలవుతాయి. అప్పులెలా తీర్చాలి? వచ్చిన జీతం కన్నా చేయవలసిన ఖర్చులే ఎక్కువగా ఉన్నాయి. మరి స్కీం డబ్బులెలా కడతాం? ఇలాటి భయం, బెంగ, దాంతో కిందా మీదా పడడాలు. అవసరమైతే కొద్దిమంది అక్రమమార్గాలు, కుటుంబం మీద పిల్లల మీద వెర్రివ్యామోహం. ఇవన్నీ పెరగడంతో ఒక రకమైన భయానికి లోనవుతాడు. మానసిక ఒత్తిడికి గురవుతాడు. అది అధికమై మనస్థితి బాగులేక ఇలాటి పిచ్చి ఆలోచనలకి దారి తీస్తుంది. దీన్నే "ఏంగ్జయిటీ న్యూరోసిస్' అంటారు. కొందరు చేసే పనే చేస్తుంటారు. బీరువా తాళం వేశాక వేశానో లేదో పడిందో లేదో అనుమానమే మళ్లీ. దీనిని ఒ.సి.డి. అంటారు. అంటే 'అబ్సెసివ్ కంపల్సన్ డిజార్డర్' అని.

అలాగే పిల్లలు తమ పనులు తాము చేసుకోగలిగినా చెప్పిందే పదిసార్లు చెబుతారు. దాంతో పిల్లలు పెద్దల మీద చిరాకు పడతారు. దాంతో పెద్దవాళ్లకి గౌరవం ఇవ్వలేదని వాళ్లు కోపగించుకోడం, దాంతో తరాల మధ్య అంతరాలు. ఇవన్నీ నిజానికి మనం కోరి తెచ్చుకుంటున్నవే. పూర్వం వాళ్లకి భయాలు లేవనే చెప్పాలి. పది మంది పిల్లలున్న తల్లిదండ్రులు కూడా ధైర్యంగా ఉండేవారు. ఇందాక నువ్వన్నావే 'మా నాన్న నా గురించి పట్టించుకోలేద'ని. అది పట్టించుకోకపోవడం కాదు. జీవితం మీద వారికీ తీపి ఉండేది. కానీ దానికితోడు వారికి మానసిక స్థైర్యం ఉండేది. 'ఎలాగోలా బతకలేకపోడులే' అని, ఇప్పటి తరం వారికి ఎలాగోలా బ్రతకడం ముఖ్యం కాదే. అందరి కంటే తమ పిల్లలు, తాము బాగుండాలని కోరుకునే వాళ్లే అందరూ. అక్కడే మొదలవుతుందీ పరిస్థితి. నా అంచనా ప్రకారం నువ్వూ ఆ స్థితిలోనే ఉండి ఉండాలి. యామై కరెక్ట్?" అడిగాడు కపర్ది.

జవాబు చెప్పడానికి కాస్త తటపటాయించాడు శ్రీధర్. కానీ కపర్ది దగ్గర ఏదీ దాచలేమనే విషయం అర్థమైపోయిందతడికి. అందుకే 'నిజమే'నని ఒప్పుకున్నాడు.

ఆ మాట విన్న కపర్ది "చూడు శ్రీధర్.. ఎట్టుగ పాటుబడ్డ ఒక యించుక. ప్రాప్తము లేక వస్తువుల్....భాస్కరా! అన్న భాస్కర శతకం పద్యం నీకు తెలుసనుకుంటాను. దాని భావం చెప్పు వినాలనుంది" అన్నాడు.

శ్రీధర్ చెప్పడం మొదలెట్టాడు. "రాక్షసులు దేవతలతో కలిసి మందర పర్వతాన్ని కవ్వంగా చేసుకుని పాలసముద్రాన్ని మథించి అమృతాన్ని సృష్టించారు. కానీ రాక్షసులు అందు ఇసుమంతైనా తినలేదు. కాబట్టి ఎవరెంత కష్టపడినా వారికి ప్రాప్తం లేకపోతే తామాశించిన ఫలితం పొందలేరు అని దీని భావం" అని వివరించాడు.

"చూశావా! ఇంత సాహిత్య జ్ఞానమున్నవాడివి. ఇన్ని తెలిసినవాడివి కూడా వ్యామోహంలో పడిపోయావు. జరగవలసింది జరగక మానదు. జరగరానిది ఎంత ప్రయత్నించినా జరగదు. దీని కోసం ఆతృత పడి ఆరోగ్యం పాడుచేసుకోడం వల్ల నువ్వు సాధించేదేమిటి? ఇంకో విషయం తెల్సా? ఈ రకమైన ఆందోళన మనిషిని చంపదుగానీ నిత్యం దహించి అశాంతికి గురిచేస్తుంది. ఎవరికీ చెప్పుకోలేక, ఆ బాధ భరించలేక నేటి మానవుడు పడు తున్న ఈ బాధ వల్ల వాడి మనస్తత్వం ఎవరికీ అర్థం కాక ఏ కుటుంబ సభ్యుల కోసమైతే అలా తయారయ్యాడో అదే సభ్యులచేత చీదరించుకోబడతాడు. దాంతో ఒంట వాడైపోతాడు" అని వివరించాడు కపర్ది.



## ప్రశంస

కొందరి కాంప్లిమెంట్స్ ఎంతో ఉత్సాహాన్నిస్తాయి. ఇప్పుడు అమితాబ్ బచ్చన్ ప్రతి బాలీవుడ్ చిత్రాన్ని నిశితంగా పరిశీలించి తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తున్నాడు. 'సంజయ్ లీలా భన్సాలీ మంచి దర్శకుడు. సాంకేతిక పరిజ్ఞానంలోని మార్పులు ఆయనకి బాగా తెలుసు. మంచి సినిమా ఎలా తీయాలో, జనాన్ని ఎలా సినిమా థియేటర్లకి రప్పించాలో బాగా ఆకళింపుచేసుకున్న దర్శకుడు భన్సాలీ' అని కితాబులిస్తున్నాడు అమితాబ్.

అదంతా విన్న శ్రీధర్‌కి జరగబోయే పరిణామాలు కళ్లకు కట్టినట్లు కనిపించాయి. కాస్త భయంగానే అడి గాడు. "మరేం చెయ్యమంటావ్?" అని.

"భగవద్గీతలో చెప్పినట్లు మోహం విడిచిపెట్టు. చేసే వాడివి నీవు కాదు. జరిగేదీ నువ్వు చేసింది కాదు. జరిగేదీ జరిపించేది అంతా ఆ పరమాత్మనే అనే తత్వానికిరా అలాగని ఎస్కేపిస్టుగా మారి బాధ్యతల్నుంచి తప్పించు కోకు. నీ కర్మ నీవు నిర్వర్తించు. ఫలితం ఏదొచ్చినా భగ ప్రసాదంగానే భావించు. అలాగని నిష్కామ కర్మ చేసి వాడికి భగవంతుడు చేదు ఫలితాల్నివ్వడు" అంటు బోధించాడు కపర్ది. అలా విన్న శ్రీధర్‌కి కపర్ది గీతన బోధించే కృష్ణుడిలా కనిపించాడు.

"కపర్దీ! అలాగైతే నా జబ్బు తగ్గుతుందంటావా?" అడిగాడు అనుమానం తీరక.

"చెప్పాను కదా! నీది జబ్బు కాదని. నీదే కాదు నేడ అధిక శాతం మనుష్యులు జబ్బనుకుంటున్నది జబ్బు కాదు. పూర్వుల సంగతేమో గానీ, అసలు నేటి కాలంల ప్రతి వాళ్లూ తప్పక చదవవలసిన గ్రంథం భగవద్గీత. అ గాని చదివితే ఈ అనవసర భయాలు, మానసిక వికా రాలు, భేషజాలు, ఉరుకులు, పరుగులు, వాటి వ వచ్చే అనర్థాలు ఈ కౌన్సిలింగ్ సెంటర్లు, ఈ కెరీర్ డెవ ప్మెంట్ కోర్సులు ఇవేవీ అక్కర్లేదు. అన్నింటికీ చక్కనై సమాధానం భగవద్గీత. అయితే మన దౌర్భాగ్యం ఏమిట గానీ భగవద్గీత అనగానే 'ముసలాళ్లు చదవవలసింది అనే భావం నాటుకుంది. మరీ బాధాకరమైన విషయమే మంటే రిటైర్‌మెంట్ నాడు ఇచ్చే ఒక అందమైన కాను పోయింది. అన్ని కానుకల రేపర్లు విప్పి చూస్తారుగా ఈ భగవద్గీతను కనీసం రేపర్ కూడా విప్పకుండా మూ పడేస్తారు. కానీ చిన్నా పెద్దా తేడా లేకుండా అందరు చదివితే ముఖ్యంగా నేటి యువతరానికి ఒక సబ్జెక్ట్ భగవద్గీతను చేర్చగలిగితే యువతలో అశాంతి, టె రిజం, తీవ్రవాదం మొదలైనవీ దేశంలోనే కనబడ ఎందుకంటే గీతను మించిన కౌన్సిలింగ్ సాధనం ప్రప చంలో మరోటి లేదు" అన్నాడు.

ఆ మాటలు విన్న శ్రీధర్ తేలికైన హృదయం "లేద్దామా చాలా టైమైంది" అన్నాడు. ఇద్దరూ ఇళ్ల బయలుదేరుతుండగా ఏదో గుర్తొచ్చిన వాడిలా శ్రీధర్ "అన్నట్టు మా కుర్రాడి దగ్గర్నుంచి నిన్న ఫోన్ వచ్చింద ఏదో పనిలో ఉండి ఫోన్ చేయలేదట" అన్నాడు.

ఆ మాట విన్న కపర్దికి ఆ మాట పెద్దగా పట్టించు దగినదిగా అనిపించలేదు. అందుకే అతడి పెదవుల సన్నని చిర్నవ్వు విరిసింది.

*